# బలహీనుడి తొలిరేయి

ఎన్. వి. ఎస్. చలపతి

విషాదం, వేదన మానవ జీవితానికి సహజ పరిణామాలు. కాకపోతే వేదన రోదన కావడం బలహీనత. ఈ బలహీనత ఆడదానికే పరిమితం కాదు; మగవాడు కూడా ఏడుస్తాడు. మనసెంతో బలహీనపడిపోతే గాని, మగాడి దుఃఖం కళ్ళను జారదు.

జగత్తునంతా తన కౌగిట మూసిన విశాకన్య ఒడి తడిసిం దా రేయి. పవ్వడి సేయక ఉండి ఉండి చిరుగాలి ఉలికి ఉలికి పడుతూన్న చలిరాతిరి, కార్పొరేషన్ దయనీయావస్థను చాటుతూ వీథిలోని దీప స్తంభం తాలూకు గుడ్డి వెలుతురు మగతగా ఆవరించిన గదిలో పతి ఏడ్చాడు. ఎన్నాళ్ళుగానో అతడి హృదయాంతరాళాల్లో గూడు కట్టుకుని ఎదను తడుపుతూన్న దుఃఖం మంచుకొండ ఒక్కసారిగా బద్దలై కరిగి నీరయినట్లు అతడి కళ్ళను ఉబికి జారి చెంపల్ని తడిపింది. తలగడను తడిపింది.

పతి అర్భకుడేం కాదు. పాతిక సంవత్సరాలు పైబడిన వయసున ఎదిగిన వాడు. చీకటి వెలుగుల చిద్విలాసమే జీవితమని ఎరిగిన వాడు. దుఃఖానికి మూలం దరిద్రమని తెలిసినవాడు. పది మందికి చెప్పగలిగిన వాడు. అయినా, పతి ఏడ్చాడు. కోర్కెలు వయసును లోబరుచుకుంటే తప్పు చేయలేని బేలలా ఏడ్చాడు. అతడి గుండెలో గుబులుగా రేగిన విషాదం ఆ గది నాలుగు గోడల మధ్య నిస్పృహాయంగా నలిగింది.

జీవితంలో ఆరాటం, పోరాటం మనసు గుర్తిస్తున్న వేళల్లో పతి సాధన మొదలెట్టాడు. అది ఏ బాలమురళితో పోటీ చేయడానికో కాదు. మరే దారాసింగ్ తోనో తలపడ్డానికీ కాదు. లౌకిక ప్రపంచంలో మనసును తెంచుకోవడానికి. అనుభూతుల్ని, కోర్కెల్ని మనసేమీ ఉంచుకోకుండా, పెంచుకోకుండా ఉండేందుకు సాధన మొదలెట్టాడు. వాయువేగాన ఎదిగిపోతున్న నాగరికత మధ్య, మోజుల్ని మరింత తీవ్రం చేసేలా జీవితంలో పెరుగుతున్న ఆకర్షణల మధ్య అతడి సాధన ఆ పదంలోని మొదటి అక్షరం దగ్గరే తిరగ వాల్చేసింది. ఏ కృష్ణశాస్త్రి లానో, మరే కీట్సులానో అతడు ప్రకృతిలోకి పరుగులు తీసి కవితలు చిలకలేదు. అనుభూతుల్ని గీతాలుగా పేర్చలేదు. జీవించడం కోసం అతడు కృషి చేయాలి. పరిసరాల కఠినంగా సాగించలేని బ్రతుకు సాధనలో అత డాశించిన మనో నిర్లిప్తత నీటిమీది వ్రాతయింది.

పాణీ ట్యుటోరియల్‌లోని బిగ్ బెన్ పది గంటలు మోగించింది. తల ఎత్తి మట్టూ చూశాడో మారు పతి. రాత్రి విశ్రాంతి తాలూకు మగత పొరలను పిడిపట్టు లేదు ఆఫీసింకా. అంత పెద్ద హాలులో అత నొక్కడే. చాలాకాలంగా ఆ కాలేజీలో స్థిరమంగా పనిచేస్తున్నవా రిరువురే. ఒకటి—బ్రిటిషు వాడు తయారు చేసిన ఆ పాతకాలపు గడియారం; మరొకటి—చాలామంది విసుగులకు, విసుర్లకు గురై తుప్పుపట్టిన భాగాలతో భయంకరమైన సంగతులు వేసే రెమింగ్టన్‌ని చిన్మయానందంగా కదిలిస్తుండే పతి అనే జీవ పదార్థం.

పదకొండు గంటలప్పుడు టైప్ చేసిన హాస్టల్ బాలెన్స్ షీట్ మీద సైన్ చేయించుకుని ప్రిన్సిపల్ రూమ్ లోంచి బయటపడ్డప్పుడు వైదేహి పలకరించింది: "రాత్రి నిద్రలే దేమిటె?"

"అంటే?" ఆగి ప్రశ్నించాడు పతి.

"కండ్లు ఎర్రగా ఉన్నాయి."

"పెళ్ళికాని కుర్రాణ్ణి మీరలా అడగకూడదు!" తమకు కొద్ది ఎడంలో నిలిచి ఓపెన్ చేసిన మెయిల్ బాక్స్ లోంచి ఆ రోజు టపా తీసి చూస్తున్న రావ్ కేసి ఇబ్బందిగా చూశాడు పతి. తల ఎత్తి వెంటనే వైదేహి కేసి చూడలేకపోయాడు. లోపలేదో జోకు పేలినట్లుంది- ప్రిన్సిపల్ చక్రపాణి విరగబడి నవ్వుతున్నాడు విజిటర్స్‌తో. ఆతడు నవ్వినప్పుడు పర్వతాలు కదిలినట్లుంటాయి. అంత నిస్సంకోచంగా, స్వేచ్ఛగా నవ్వేవాళ్ళని చూసి పతి ఆశ్చర్యపోతుంటా డప్పుడప్పుడు.

రెండు క్షణాల తర్వాత మళ్ళీ పలికింది వైదేహి: "ఆరోగ్యం చాలా ముఖ్యం, పతి!" రావ్, రావ్‌లాంటి వాళ్ళు ఆమెకు కొత్త కాదు.

"ఆశ ఉన్నవాడికి అది చాలా ముఖ్యం. కాదన్ను." బలహీనంగా నవ్వాడు పతి.

"పసివాడిలా మాట్లాడక." వైదేహికి తెలుసు తను తరిచి పొడిగిస్తే అతడు దొరికిపోతాడని. కానీ, తన ముందు అతడు చిన్నబోవటం ఆమె కిష్టంలేదు. అత నొక్కడే ఆ కాలేజీలో ఆమె కిష్టమైన స్నేహితుడు. ఆమె ట్యూటర్‌గా పనిచేస్తున్నా ఆఫీసులో పనిచేసే పతి ఒక్కడే ఆమెకు దగ్గర చేసుకోవాలని పించిన వ్యక్తి. పతి కూడా ఎవరితోనూ పెద్ద ఆత్మీయంగా మాట్లాడడు. అతడికి సానుభూతి కావాలి. అతడికి తెలియదు అది బలహీనతని.

"నీకు తెలుసు, వైదేహీ, నే కొన్ని రాత్రుళ్ళు నిద్రపోనని. రాత్రి ఉత్తినే ఏడుపొచ్చింది. నెర్వస్ గదూ?"

"దుఃఖం మనసుకు ప్రశాంతత నిస్తుం దనుకుంటున్నావా?"

"ఉహూఁ, గుండెను తేలిక చేస్తుంది."

"ఎప్పుడూ శిశిరమే ఉండదు, పతీ. వసంతం వస్తుంది."

"నిజమే!" పతి గొంతులో నిస్పృహ. "వసంతం లేని దెప్పుడు? .. కలల్లో!"

చాలా క్షణాలు మాట్లాడలేదు వైదేహి.

ఫస్ట్ అవర్ బెల్ మోగడంతో మెట్రిక్ జూనియర్ సెక్షన్ కేసి వెళ్ళింది వైదేహి. పతి వెళ్ళి తన సీట్లో కూర్చుని హాస్టల్ ఎక్స్‌పెండిచర్ ఫైల్ తెరిచాడు.

"పతీ! యు ఆర్ లకీ." సగం తెరిచిన సొరుగులో ఉంచి చదువుతూన్న సెక్స్ మాగజైన్ నుండి చూపులు మరల్చి పలికాడు రావ్.

"అంటే?" ఫైల్‌లోంచి తల ఎత్తి చూశాడు పతి.

"కట్టుకున్న పెళ్ళాం కూడా అడగదు కదోయ్ అన్ని యోగక్షేమాలు! అందుకే శృంగారం ప్రియురాలిదే నన్నాడు శాస్త్రకారుడు."

చెప్పలేని జుగుప్స కలిగింది పతికి, రావ్ మాటలకు. "రెండును మూడు చెయ్యడం నీకు బాగా చేతనవును. మనుష్యుల మధ్య మాటలకు, సంబంధాలకు నీకు తెలిసిన భాష్యం అదొక్కటే."

"అయితే, తను పతివ్రతంటావా?"

అసహ్యంగా చూశాడు పతి అతడి కేసి.

"ఎక్స్‌ట్రీమ్లీ సారీ, రావ్! నాకు చెవిటి వాళ్ళ ముందు శంఖమూదటం అలవాటు"

పతిని విడిచి రావ్ తిరిగి చదువుతూన్న పుస్తకంలో తల దూర్చాడు. రావ్‌ని పతి మాత్రం వదిలించుకోలేకపోయాడు. అతడి మాటలు ఇంకా పతి మనసున గిల్లెడుతూనే ఉన్నాయి. అసలు పతి కో పెద్ద అలవాటు — అతి చిన్న వాటిని కూడా అతి పెద్దవిగా చేసి ఆలోచించి అలిసిపోవటం.

* * *

"పతీ,

మనసు బాగాలేదంటూ రాశా వామధ్య. ఓ సారి మద్రాస్ రాకూడదూ? బావ కూడా రమ్మని పదే పదే చెబుతున్నారు. మా కొత్త కాపురానికి నువ్వే మొదటి అతిథివి కావాలని కోరుకుంటున్నాము. మేం అశిస్తున్న ఆనందం, సరదా వృథా కావని ఆశపడుతున్నాం. వైదేహివి అడిగినట్లు చెప్పగలవు.

—శారదా శ్రీరామ్."

"నిజం, వైదేహీ, నా దగ్గరా ఓ ఆడపిల్ల ఉంటే ఎంత బాగుండును అనిపించింది."

ఉత్తరం చదివిన వైదేహి పతి మాటలకు సన్నగా నవ్వి ఊరుకుంది.

"నాకు జీవితం కలల్లోనే మిగిలిపోతుందేమో, వైదేహీ?!" తిరిగి అతడి గొంతులో ఏదో చెప్పలేని నిస్పృహ.

"చిన్న విషయాల్ని కూడా అంధ్రు బాటుకు దూరంగా ఆలోచించడం నీకు బాగా అలవాటు."

"అలవాటు కాదు. కనుపిస్తున్న నిజం."

"తయారు చేసుకున్న మాటలతో ఎంతకాలం మాట్లాడగలవు, పతీ?" వైదేహికి తెలుసు అతడు ఎదుటివారి ఓదార్పులో కరిగిపోతాడని, కానీ, అతడికి తెలియదు అది పెద్ద బలహీనతని.

కొద్ది క్షణాల మౌనం తరవాత—
"మద్రాస్ వెడతావా?" అని అడిగింది పతిని, సిటీ బస్ స్టాపింగును చేరుకుంటున్నప్పుడు.

"మనస్శాంతికోసమైతే అది అంత అవసరం కాదు."

"పోనీ మార్పుకోసం. ఎదురుచూసే ఆత్మీయులకోసం."

"వెడతాను. రొటీన్ లైఫ్ కూడా విసుగేస్తోంది. రిలీఫ్ కొన్ని గంటలయినా కావాలనిపిస్తోంది, వైదేహీ!"

"అబ్బ, ఇన్నాళ్ళకి విశ్రాంతి అవసరాన్ని గుర్తించావు. ఆల్‌రైట్. సరదాగా కాలక్షేపం చేసిరా." ఎక్కవలసిన సిటీ బస్ రావడంతో పరుగులాంటి నడకతో జనంలో కలిసిపోయింది వైదేహి.

సిటీ బస్ కదిలిన వెంటనే పతి మెయిన్ రోడ్ సెంటర్ కేసి నడిచాడు.

* * *

"డిజప్పాయింట్‌మెంట్‌కి స్పెల్లింగ్ వెతుక్కోవలసి వస్తుందనుకున్నాను. ఇంత తొందరగా కరుణిస్తావనుకోలేదు" అంటూ సర్కార్ ఆగీ ఆగడంతోనే ప్లాట్‌ఫారమ్‌న ఎదురొచ్చిన శ్రీరామ్ ఆప్యాయంగా పతిని చేతులతో చుట్టాడు.

"చిక్కిపోయావు" అన్నది శారద, అతడి చేతిలోని సూట్‌కేసు అందుకుంటూ.

వాళ్ళిద్దరి ఆత్మీయతకు తడిసి ముద్దయ్యాడొక్కక్షణం పతి. ఏ నాటి స్నేహం తమది! జీవితంలో ఎప్పటికైనా స్థిరపడతానా అనుకున్న శ్రీరామ్ అసోసియేట్ డైరెక్టరయ్యాడు. శారదను పెళ్ళిచేసుకున్నాడు, కానీ కట్నంలేకుండా. మద్రాస్ లాటి మహానగరంలో కాపురం పెట్టాడు. మూడవ మనిషిని అతిథిగా ఆహ్వానించ గలుగుతున్నాడు. అదే సమయంలో తనకేసి ఓ క్షణం ఆలోచించుకోకుండా ఉండలేకపోయాడు పతి.

ప్లాట్‌ఫారమ్ దాటి బయటికొచ్చారు ముగ్గురూ.

"అక్కడే పనిచేస్తున్నావన్న మాట." పెరియమెట్ రోడ్డున టాక్సీలో వెడుతున్నప్పుడు అడిగాడు పతికేసి చూస్తూ శ్రీరామ్.

"ది సేమ్ లేజీ జాబ్." సగం మూసిన కళ్ళతో తలను నిటారుగా సీట్‌న జార్చాడు పతి. "యు నో ఐ హేవ్ నో అదర్ గో, రామ్!"

చాలా క్షణాలు పొడిపొడి మాటలతో గడిచాయి.

"అంతు తెలియని బ్రతుకు పోరాటంలో మనసులు స్తబ్దమైపోతున్నాయి" అన్నది శారద, ఆవరించిన కొద్దిపాటి మౌనంలో ఎటో చూస్తూ. "ఎప్పుడూ దిగులుపడి, నిరాశ చెంది సాధించేదేం లేదు కూడా."

"ఆ రెంటికీ అతీతమయ్యే గుండె దిటవు రాకు పేదు, శారదా!"


"సహజంగా ఎవరి గుండె దృఢంకాదు, పతీ! నిబ్బరం అలవరుచుకోవడంలో ఉంది."

"వైదేహి అలానే అంటుంది. కానీ, అది నాకు సాధ్యం కావడం లేదు."

"అతి ఆలోచన అందుకు మొదటి ప్రతిబంధకం." శ్రీరామ్ పలికాడు.

పతి జవాబు చెప్పలేదు. రోడ్డున దూసుకుపోతున్న చెట్లను, మనుషుల్ని చూస్తుండిపోయాడు.

"భవిష్యత్తు గురించి ఆలోచించడం తప్పుకాదు, పతీ! భయపడేంతగా ఆలోచించడమే మంచిదికు ముప్పు." తిరిగి పలికిన శ్రీరామ్ కేసి సాలోచనగా చూశాడు పతి. "యోగ్యతలు నుదుటి మీద కాదు, మనిషి తెగింపులో ఉన్నాయంటాను. మనిషి కొకోసారి మూర్ఖత్వము, మొండి



తనము కూడా అవసరం. ఆ రోజు అలా సాహసించకపోతే నా జీవితం తారుమారై ఉండేది. నిజమే. బాధలు పడ్డాను. విసుగుపడ్డాను. విరక్తి చెందాను. కానీ, నిర్ణయాలు బలమైనవైతే ఏదో దారి దొరక్కపోదు, పతీ!" మిత్రుణ్ణి వింటూండిపోయాడు పతి మౌనంగా.

ఆ తరవాత నాలుగు రోజులు ఆత్మీయమైన పరామర్శలతో, కొసరి కొసరి వడ్డింపులతో, నగరంలోని వింతలు విశేషాలతో, వెన్నెల రాత్రుల్లో కంబోసుకున్న కబుర్లతో, స్టూడియో షూటింగులతో సరదాగా గడిపాడు పతి, మిత్రుడి ఇంట. మరో వారం ఉంటానంటూ వైదేహికి ఉత్తరం కూడా వ్రాశాడు.

వచ్చిన అయిదవ రోజు నాటి సాయంత్రం స్నానానికి సిద్ధమవుతూ కుళాయి దగ్గర బకెట్ నింపుతున్నప్పుడు పరిచయమయిన తెలుగు దేశం నుంచి వచ్చి స్థిరపడ్డ ఇంటి యజమాని జయరామన్ పతిని పలకరించాడు — "ఇది విన్నారా?" అంటూ.

నీళ్ళు నింపిన బకెట్‌తో బాత్ రూమ్‌లో కెళ్ళబోతున్న పతి ఆగి జయరామన్ కేసి చూశాడు. "ఏ విషయం?"

"అదే. సెల్వరాజ్ లేడూ? ఎవరూ, అయిదో నంబరు వాటాలో ఉండే అమృతం మొగుడు. రాత్రి ఉరేసుకున్నాడు."

పతి కళ్ళు పెద్దవి చేసి చూశాడు.

"పది మందికి తెలిసి తలుపులు బద్దలు కొట్టారు. చచ్చిపోయాడు. కానీ, మాస్టారూ, రియల్లీ ఇట్స్ ఎ హెల్ లైక్ థింగ్."

సెల్వరాజ్ పతికి తెలుసు. శ్రీరామ్ ఓ రోజు స్టూడియో కాంటీన్‌లో పరిచయం చేశాడు. మౌల్డింగ్స్, సెట్టింగ్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తుంటాడు. 'బుద్ధిమంతుడు' అనే పదం తెలుగు నిఘంటువులో బహుశా అతడి లాటి వాళ్ళ కోసమే ఉత్పత్తయి ఉంటుంది. అతడు ఉరేసుకు చచ్చిపోయాడంటే నమ్మబుద్ధికాలేదు పతికి. అత డిక లేడంటే ఏదో వెలితిగా తోచింది.

"అయినా, చూడండి, చావకేం జేస్తాడు?" కలవరపాటుగా జయరామన్ కేసి చూశాడు పతి. "చాలీ చాలని జీతం. పెద్ద కోర్కెలున్న పెళ్ళాం. నిజానికి చిన్నవే. అతడికి పెద్దవి. ఏదో అప్పట్లో పెళ్ళయి పోయింది. ఉంటోంది మద్రాసు మహానగరంలో. ఇహ చెప్పాలా? చూసింది, చూసింది. ఆవిడ కాస్తా చక్కా ఎవరితోనో వెళ్ళిపోయింది. దానితో సిగ్గుతో చచ్చిపోయి ఉరేసుకున్నాడు." జయరామన్ మాటలు పతికి వినిపించడంలే. జయరామన్ చెప్పుకుపోతూనే ఉన్నాడు. "ఓ రకంగా ఆతడి భార్యదీ తప్పు కాదు. తల్లిదండ్రులు ఆడపిల్లల్ని అడిగే చేస్తారంటారా పెళ్ళిళ్ళు? అలా అని తల్లిదండ్రుల్ని తప్పు పట్టలేం. అభిప్రాయాలు అడిగి చెయ్యాలంటే మధ్య తరగతి ఆడపిల్లలు ఎదుటివారి మెడల్లో పసుపు తాళ్ళు చూసి సంతోషిస్తూ ఉండవలసిందే జీవితాంతం. అమృతం మధ్య తరగతి ఆడపిల్లే కావచ్చు. తన మొగుడుకి సంపాదన తక్కువేనని తెలుసు. కానీ, మనసు? లోపలి యోచనలు. మన స్థితిని బట్టి ఆలోచనలు ఉండవు. మొత్తంమీద ఎవర్నీ నిందించలేం."

చేతిలోని బకెట్‌ని కింద వదిలి బాత్ రూమ్‌లోకి పరుగెత్తి తలుపులు బిడాయించుకుని తనివితీరా ఏడవ్వాలనిపించింది పతికి. కానీ, నిలుచుండిపోయాడలాగే అచేతనుడై. జయరామన్ పతిని గమనించినట్లు లేదు. "చూడండి, మాస్టారూ, జీవితానికి పెళ్ళాం అవసరమే. కాదనను. కానీ, పెళ్ళాం అవసరాల్ని భర్తలేని వాడు ఆ అవసరం కల్పించుకోవడం మంచిది."

అప్పటికే జయరామన్ లాటి వ్యక్తులు అయిదో నంబరు వాటా దగ్గర చేరి బుగ్గలు నొక్కుకుంటున్నారు. చేతులు బారలు చాచి వ్యాఖ్యానాలు చేస్తున్నారు.

బాత్ రూమ్‌లో స్నానం చేస్తున్న పతి ఒంటిని చల్లని నీరు వేడిగా జారిపో సాగింది.

"అప్పుడే వచ్చేశావేం?" మరో వారం ఉంటానంటూ పతి రాసిన ఉత్తరం అందిన మరునాడే అతణ్ణి కాలేజీలో చూసి పలకరించింది వైదేహి.

"ఇంకో రెండు రోజులు కాదు, ఒక గంట ఎక్కువ ఉన్నా పిచ్చి పడుతుందేమో ననిపించింది" అన్నాడు పతి, కర్చీఫ్‌తో ముఖం తుడుచుకుంటూ.

వివరాలడగడానికి వెంటనే ప్రయత్నించలేదు వైదేహి. ఆఫీసు మానేజర్ రామ్మూర్తి ఏదో ఫైల్ వెరిఫికేషన్ కావాలంటూ హాల్లోకి ప్రవేశించడంతో మెల్లగా బయటకు తప్పుకుని స్టాఫ్ రూమ్ కేసి వెళ్ళింది వైదేహి.

* * *

ప్రిన్సిపల్ అనుమతి తీసుకుని, ఓ వారం రోజుల తరవాత పెద్దాలు తీసుకోవడానికి బజారుకి సాయంగా తీసుకెళ్ళిన పతితో 'దుర్గా'లో కాఫీ తాగుతున్నప్పుడు అడిగింది వైదేహి: "నాకో ప్రామిస్ చెయ్యగలవా?"

తలఎత్తి వింతగా చూసి కనుబొమలు కదిపి ఏమిటన్నట్లు కళ్ళతోనే అడిగాడు పతి.

ఖాళీ కప్పుని సాసర్న ఉంచుతూ చెప్పనన్నట్లు పెదాలు బిగించి తల ఆడించింది. "చేస్తానంటేనే చెబుతాను."

"నా పరిధులు నీకు తెలుసు. వాటిని దాటినదై ఉండదు. అవునా?"



"శకునాలు, సెంటిమెంట్లు నాకునచ్చవు."

"నో, నో. అలాంటిదేం లేదు. అది నా విశ్వాసం. అంతే. ఇంతకీ సంగతేమిటో చెప్పనేలేదు."

"ప్రామిస్." చేయి జాచింది.

పతి నవ్వాడు. "అవసరమా?!"

"సెంటిమెంట్స్." మృదువుగా తాకాడు వైదేహి చేతిని పతి.

"రేపు నువ్వు మా ఇంటికి గెస్ట్‌వి."

"ఏమిటి విశేషం?"

"గుర్తు లేదేమిటి? రేపు దీపావళి."

పతి మాట్లాడలేదు. "తప్పకుండా రావాలి. రాఘవ కూడా మరీ మరీ చెప్పాడు. సరదాగా గడుపుదాం. నీకు హాస్టల్లో ఆ గదిలో ఒంటరిగా ఏం తోస్తుంది చెప్పు?"

'రేపు దీపావళి. నిరాశా తిమిరాలను పారద్రోలి ఆశాదీపాలు వెలిగించుకునే అదృష్టవంతుల పాలిట వెన్నెలరేయి. రేపు దీపావళి.' పదే పదే మనసున గొణుక్కున్నాడు పతి. 'తన కెవరున్నారని తన పండుగ ఆనందాన్ని ఎవరితో పంచుకుంటాడని? ఎక్కడో కుగ్రామంలో అతడి రోగిష్టి తల్లి, పసుపు కుంకుమ పోయిన చెల్లెలు ఉన్నారు. అక్కడ తనకు పండుగా? తనకు ఊహ తెలిసినప్పట్నుంచీ అనుభవంతో ఆనందానికి ఆ ఇంటి నాలుగు గోడల మధ్య అర్థం కనిపించదు. రేపు దీపావళి. పండుగ. సంతోషం. సరదా. ఎవరికి?'

"పతీ!"

ఉలికిపడి వైదేహి కేసి చూశాడు. వత్తయిన జడ. కాటుక తీర్చి రెప్పల్ని ఒరుసుకుని నిర్మలంగా మెరిసే కను పాపలు. ఆప్యాయమైన సంస్కారాన్ని కదిలే చిన్ని పెదవులు.

"నే చెప్పుతాను నీకు, వైదేహీ?"

వైదేహి చెప్పలేదు తనేమిటో లెక్కకి.

బిల్లు చెల్లించి, కౌంటర్ దాటి రోడ్డుమీది కొచ్చినప్పుడు రిక్షా దిగి హోటల్లో కడుగెట్టబోయిన రాఘవ ఎదురొచ్చాడు.

"హలో, పతీ!"

"హలో, రాఘవ!"

స్నేహపూర్వకంగా కలుసుకున్న చేతులు, మృదువుగా నొక్కుకుని విడిపోయాయి.

"కాలేజీ మీదుగానే వస్తున్నాను. వైదేహి — చెప్పేసే వేమిటి?" అన్నాడు సిరిలోచనగా, వైదేహి కేసి కళ్ళార్పి చూస్తూ రాఘవ.

"లేదు.. మాటా పడుతుందేమో— ఎట్టి చెప్పానా?"

"ఎరీ! అయినా, నీకు ఇష్టంలేకపోయినా అతిథి దంపతులిద్దరూ ఆహ్వానించాలి. అది ధర్మం."

కాస్సేపు ఏవేవో విషయాలు మాట్లాడక, ఫ్యాక్టరీతో దిగిన రిక్షాలోనే తిరిగి వెళ్ళిపోతున్నాడు రాఘవ మరీ ఎటి చెప్పాడు "రేపు మార్నింగ్ వచ్చేసెయ్ తప్పకుండా పతి."

"ష్యూర్, ఐ డోంట్ మిస్సిట్."

రిక్షా కదిలిపోయింది. వారి ఆప్త గుండలు ఎకరి చెప్పారి అయినా పతి ఒంటరిగా గుండెల్లో మెయిన్ రోడ్ సెంటర్లో నడిచాడు గొడ్డి సెప్పు.

* * *

"దివ్వె కాంతిగా మూసుకో—మరుగు పడుతుంది."

"హెచ్చ నీ మొఖానికి బాగుంది, పతి. అచ్చు పాత్ర పెళ్ళికొడుకులా ఉన్నావు."

"అదే అలా ఉంటే నువ్వే నన్ను పెళ్ళికొడుకుని చేయాలి."

"నీ టేస్ట్ ఎవరి పోలిందో ... ఏ కవితో చెప్పిన ప్రేమ గీతమో ... దాశరథి రచన బాగుంది కదూ?"

"చాలా బాగుంది. సుబ్రహ్మణ్యం బాగా పాడాడు."

"నీ కెం ఇష్టం, పతీ?"

"అంతా ఇష్టం. అతడి పాటలంటే నాకు ప్రాణం."

"'అమృతం' చదివావా?"

"అనిసెట్ శైలి చాలా బాగుం టుంది."

"శరత్ అంటే చెప్పలేను, వైదేహీ. ఆవేశం వల అద్భుతం. విజయ, రాఘవ, వాళ్ళ తాంబూలం 'రూపి'కి అర్థం మరిచి పోయి."

"పనికొచ్చే పాయసం వడ్డించ వోయ్."

"హా ... వో ... రాఘవా ... వద్దు... ప్లీజ్ ... వైదేహీ!"


"ఇతను శర్మ అని నా కొలీగ్. కోపరేటివ్ ఇన్స్పెక్టర్. జోక్స్ వెయ్య డంలో ఘనపాఠి. పతి నా ఫ్రెండ్ క్లాస్‌మేట్."

"చర్చిల్ అరవైతొమ్మిదో జన్మ దినోత్సవాన్ని గ్రేట్ చేస్తూ ఓ ఫొటో గ్రాఫర్ ఆయన దెబ్బయ్యవ జన్మ దినోత్సవం రోజు కూడా ఫొటో తీసే అవకాశం అడుక్కున్నానంటే చర్చిల్ అతడ్ని ఏగా దీనా చూసి అతడికా అవకాశం ఉంటుందనే అనుకుంటున్నానంటూ చమత్కరించాట్ట."



మానిని మానసం

చిత్రం—కె. వైద్యనాథన్ (నైవేలి)


డెట్ ఉతికే బిళ్ల
సబ్బు కంటె 1½ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది ఉప్పు నీళ్లలో కూడ.
డెట్ ఉతికే పొడరు
ఎంచుకోందుకు వీలుగా ఎన్నో సైజుల ప్యాకులు. మీరు చేయవలసినదంతా బట్టలను తడిపి జాడించడమేను. మీ చేతులను మృదువుగా కూడ ఉంచుతుంది.
ఎన్-డెట్
మరకలను తొలగించే ఎన్‌జైమ్ ఉతికే పొడరు. గుణకరమైనది కాని హాని చెయ్యదు.
new!
det
detergent washing cake
NEW!
TRIPLE ACTION
white
det
WASHES WHITEST
enzyme
det
washes away stubborn stains
ఇదివరకు ఎన్నడూలేనంత తెల్లదనము—డెట్ ఉత్తమ తయారులతో!
Shilpi HPMA 6A/74 Tel